www.prajasakti.com

ప్రజాశక్తి

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం 29 నవంబర్ 2022



విద్యా రంగ సమస్యలపై పోరాటం : ఎస్‌ఎఫ్‌ఐ

మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ పోరాటుతుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లోని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో నగర 34వ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ నాయకులు కత్తి శ్రీనివాసులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఐదు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందించలేకపోవడం సిగ్గుచేట న్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థ పూర్తిగా కార్పొరేట్ పరం చేస్తున్నాయని, నూతన జాతీయ విద్యా విధానం వల్ల ఎంతోమంది పేద విద్యార్థులు రోడ్డున పడ్డారని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల కోసం నగరంలో స్కూల్లో కాలేజీలో అనేక పోరాటాలు నిర్వహించిందని, అందులో భాగంగా విద్యా ర్థులు రావాల్సిన అమ్మఒడి వెంటనే విడుదల చేయాలని, రావాల్సిన పెండింగ్‌లో ఉన్న అన్నింటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 30న జరిగే జిల్లా మహా సభలు జయప్రదం చేయాలని విద్యార్థులు పాల్గొనాలని కోరారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా అనిల్, నరేంద్ర కమిటీ సభ్యులుగా 17 మంది తో కమిటిని ప్రకటించారు.

'వైసిపి'లో పరిశీలకుల ఫవరెంత..!

బలమైన ఎంఎల్‌ఎలదే హవా - తూతూ మంత్రంగా నియామకాలు

వైసిపి
రానున్న ఎన్నికల్లో 175
స్థానాలకు 175 సాధిస్తామని
చెబుతోంది. ఇంత స్థాయి బలం లేకపోయినా
ప్రజలను తమవైపు తిప్పుకోడానికి ఇలాంటి నినాదాలు
ముందుకు తీసుకొస్తుంది. గత ఎన్నికల్లో " రావాలి జగన్-
కావాలి జగన్" నినాదంతో జనాన్ని తమ వైపు తిప్పుకుంది.
ఇప్పుడు అలాంటి స్లోఘన్ 175 సీట్లు. తాజాగా
నియోజకవర్గానికి పరిశీలకులను నియమించింది.
నియోజకవర్గాల్లో ఎంఎల్‌ఎలు బలంగా ఉన్నారు. ఇలాంటి
సమయంలో బలహీనమైన పరిశీలకులను నియమిస్తే పార్టీకి
ఏం ప్రయోజనమని ఆపార్టీ నేతలంటున్నారు.
నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసి,
అధిష్టానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది.
ఎంఎల్‌ఎలపై నివేదిక ఇచ్చే శక్తి ప్రస్తుతం
నియమించి పరిశీలకులను
కనిపించడం లేదు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి రానున్న ఎన్నికలకు స్పీడ్ పెంచుతోంది. ఇప్పటికే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు పార్టీ పదవులతో కొత్తవారికి న్యాయం చేయాలని చూస్తుంది. రాష్ట్రంలోని 175 స్థానాలు వైసిపి గెలుస్తోంది. తన పని తాను చేశానని, ఎంఎల్‌ఎల పనితీరు మారాలని సిఎం హెచ్చరికలు జారీ చేశారు. గడప గడపకు ప్రభుత్వం పేరుతో ప్రతి ఇంటికీ వెళ్లాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెప్పాలని ఆదేశించారు. ఇదే సమయంలో జిల్లాలో అనేక మంది ఎంఎల్‌ఎలు గడపగడపకు తిరగడం లేదు. ఇప్పటికే ముఖ్యమంత్రి తమ నివేదిక తెప్పించుకున్నారు. ఎవరు ప్రజల్లోకి వెళ తున్నారు. పార్టీ పరిస్థితి ఎలా ఉందనే అంశం ముఖ్యమంత్రి వద్ద ఉంది. అన్ని నియోజవకవర్గాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి తన పని పద్ధతి బాగుందని, ఎంఎల్‌ఎల పనిపై అంతా ఆధారపడి ఉందని చెబుతున్నారు.. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ పార్టీలో అంతర్గత విభేదాలున్నాయి. నేతల మధ్య అనైఖ్యత పార్టీలో విబేధాలకు కారణంగా చెబుతున్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఎలా ఉంది. గడప గడపకు ప్రభుత్వం ఎలా అమలు జరుగుతోంది. ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉంది అనే విషయాలను పరిశీలించాల్సి ఉంటుంది. అందుకే పార్టీ పరిశీలకులను నియోజకవర్గానికి ఒకరికి కేటాయించింది. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో బలమైన ఎంఎల్‌ఎల హల్‌చల్ చేస్తున్నారు. అంతా తామై వ్యవహరిస్తున్నారు. ఇలాంటి సమయంలో పార్టీ పరిశీలకులు బలహీనమైన వ్యక్తులుగా ఉన్నారని, ఎంఎల్‌ఎలకు వ్యతిరేకంగా ఎలాంటి రిపోర్టు ఇచ్చే పరిస్థితులు కనిపిం చడం లేదని, ఇది పార్టీకి ప్రయోజనం లేదని ఆపార్టీనేతలంటున్నారు. నియోజకవర్గాల పట్ల కనీసం అవగాహన లేకుండా ఉండడంతో పరిశీలకుల వల్ల పార్టీకి ఎంత ఉపయోగం ఉంటుందో చూడాలి.

వీరే నియోజకవర్గ పరిశీలకులు

రానున్న ఎన్నికల్లో పార్టీని విజయపదాన నిలపడానికి పార్టీలోని లోపాలు గుర్తించి, సరిచేయడానికి రాష్ట్ర పార్టీ నియోజకవర్గానికి ఒక పరిశీలకులను నియమించింది. రాజకీయంగా ఎలాంటి పదవులురాక, చిన్న చిన్న పదవులతో సరిపెట్టుకుంటున్న నేతలకు పరిశీలకులుగా నియమించింది. కావలి నియోజకవర్గానికి కదిరి బాబురావును, నెల్లూరు నగరానికి గూడూరుకు చెందిన సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి కుప్పం ప్రసాద్, కోవూరుకు సూళ్లూరుపేటకు చెందిన దువ్వూరు బాలచంద్రారెడ్డి, సర్వేపల్లికి గూడూరు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోడూరు కల్పలతరెడ్డి, ఆత్మకూరుకు గురుమోహన్, ఉదయగిరికి కొడవలూరు ధనుంజయరెడ్డి, కందుకూరుకు కనకరావు, కనిగిరి కావలి ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, ఎర్రగొండపాళెంకు నెల్లూరు కార్పొరేషన్ వైఎస్ ఛైర్మన్, రూప్‌కుమార్‌యాదవ్‌లను నియమించారు. వీరు నివేదిక ఏం ఇస్తారు, ఏం పరిశీలిస్తారు, అనే విషయాలను పరిశీలించాలి.

ఎంఎల్‌ఎ పి. అనిల్‌కుమార్‌యాదవ్‌ను కలిసిన పరిశీలకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి

'వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ నిధులు జమ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ కింద రబీ 2020-21, ఖరీఫ్ 2021 లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 8,22,411 మంది రైతులకు 160.55 కోట్ల రూపాయలు, 2022 జులై - అక్టోబర్ మధ్య కురిసిన అధిక వర్షాలు, వరదలు కారణంగా పంట నష్ట పోయిన 45,998 మంది రైతులకు 39.39 కోట్ల రూపాయలు బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమచేశారు. కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జనరంజకంగా సంక్షేమ పథకాల అమలు :ఆదాల

మాట్లాడుతున్న ఎంపి 'ఆదాల'

ప్రజాశక్తి -కందుకూరు

ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఓగూరులో జరుగుతున్న గడప గడపక కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సచివాల యంలో ఆయన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధిలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఇక్కడ జరుగుతుందన్నారు. ఎంతో అనుభ వజ్ఞులైన మాజీమంత్రి, ఎంఎల్‌ఎ 'మాను గుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కంకు కూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆయన అనుభవంతో మరిన్ని కాలాలు నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలనిఆకాంక్షించారు. ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 1.72 లక్షల కోట్లు ఈ సంక్షేమ రంగానికి ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాలు సక్రమంగా క్షేత్ర స్థాయిలో చేరుతు న్నాయా లేదా అని తెలుసుకునేందుకు ఎంఎల్‌ఎలను ప్రతి గడపకు వెళ్లి కనుకునే విధంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. తిరిగి గమనించిన సమస్యలను తీర్చేందుకు సచివాలయానికి మరో 7.20 లక్షలు అదనంగా కేటాయించారని తెలిపారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కూడా గడప గడప కార్యక్రమంలో ఇది రెండో విడతగా పాల్గొంటున్నట్లు తెలిపారు. నేషనల్ హైవేపై రాజుపాలెం, తెట్టు, చేవూరు గ్రామాల అండర్ పాస్లు ఏర్పాటు చేయాలని ఎంపీ దష్టికి తీసుకెళ్ళిన వెంటనే చేవూరు. రాజుపాలెం వద్ద అండర్ పాస్లు నిర్మాణానికి అనుమతులు పొందినట్లు తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీలు ఇంటూరి సుశీల, టి.అనసూర్య, సర్పంచ్ యనమద్రి కొండమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 9న ప్రచురితమైన ఓటరు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్,ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యండి ఎస్ సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఇ ఆర్ ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోరల్ రోల్స్ పై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం, జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మనాథ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, డి ఆర్ ఓ వెంకట నారాయణమ్మ, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్ డి ఓ లు మాలోల, శీనా నాయక్, కరుణ కుమారి, జెడ్పి సి ఇ ఓ చిరంజీవి, డ్వామా పిడి వెంకట్రావు, టి జి పి స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సుధాకర్, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులై మురళీధర్ రెడ్డి,(వైసిపి) వెంకటేశ్వర రెడ్డి(టిడిపి) బాల సుధాకర్, (కాంగ్రెస్) కాళేశ్వర రావు (బిజెపి), ఎం మోహన్ రావు(సిపిఎం) పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు :వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహా సభలు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8,9,10, తేదీల్లో జరగనున్నాయి. మహా సభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జి వేంకటేశ్వర్లు కోరారు. సోమవారం కందుకూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాసభ గోడ పత్రికను విడుదల చేశారు. జిల్లా కమిటి సభ్యులు దువ్వూరు జాను, డియం రాయుడు, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు జి మాధవ మూర్తి, దమ్ము వెంకట్ పాల్గొన్నారు.

'తోపుదుర్తి'పై చర్యలు తీసుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు : లోకేష్ పాదయాత్ర ప్రకటన వైసిపి నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తోందని టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పేర్కొన్నారు. పరిటాల రవి హత్య వెనుక వై.ఎస్ జగన్ హస్తం ఉందని తోపుదుర్తి చంద్రశేఖర రెడ్డి వ్యాఖ్యలతో స్పష్టమైందన్నారు. వెంటనే తోపుదుర్తి పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నాను.ఎంల్ఎతోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డిని తక్షణ అరెస్ట్ చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ డిమాండ్ చేశారు.

పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ సందర్భంగా సోమవారం కందుకూరు ఏరియా హాస్పిటల్లో టిబి యూనిట్ సిబ్బంది ఆధ్వర్యంలో బూడిదపాలెంలో ఉన్న సురేష్ రెడ్డి చికిన్ సెంటర్ ఆధ్వర్యంలో చిన్న కుమారుడు సన్నారెడ్డి మోహన్ కిషోర్ రెడ్డి పుట్టినరోజుని పునస్కరించుకొని 10 మంది క్షయ వ్యాధితో బాధపడుతున్న పేద రోగులకు పౌష్టికాహార సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి, మిత్రులు గంటా వెంకట్రావు, దండే రమేష్, కొత్తపల్లి సురేష్ ,కందుకూరు టీవీ యూనిట్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నేడు వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ నిధులు జమ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ రాయితీ డబ్బులను ప్రభుత్వం ఈ నెల 29న రైతుల బ్యాంకు అకౌంట్లలో నేరుగా జమ చేయనుందని మండల వ్యవసాయాధికారి యు. గీతాకుమారి తెలిపారు. సోమవారం ఆమె మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గీతాకుమారి మాట్లాడుతూ రబీ 2020-21, ఖరీఫ్ 2021 సీజన్లకు సంబంధించి వైఎస్ఆర్ సున్నా వడ్డీ రాయితీకి అర్హత సాధించిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయనుందన్నారు.

క్రీడా మైదానాల ప్రయివేటీకరణ సరికాదు : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మైదానాలు ప్రయివేటీకరణ చేసే ఆలోచన విరమిం చుకోవాలని, పే అండ్ ప్లే విధానం అమలు చేయాలని ఆలోచన చేయడం దారుణమని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ పేర్కొంది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో ప్రయివేటు కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసింది. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి బీపీ నరసింహ. ఎం. వి రమణ మాట్లాడారు. డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండే కోటేశ్వరరావు . యు ప్రసాద్. చైతన్య. ఫయాజ్. తరుణ్. జగదీష్. రవి. మనీ. శేఖర్ పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

నెల్లూరు :జిల్లాకు చెందిన వెంగారెడ్డిపాళెం, మునగపాడు గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించాలని యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌ను యానాదుల సంక్షేమ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్‌సిఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -గుడ్లూరు :పారిశ్రామిక హబ్ కోసం తీసుకున్న భూమిని సర్వ చేయడానికి వెళ్లిన రెవెన్యూ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన చేవూరులో సోమవారం జరిగింది. పారిశ్రామిక హబ్ కోసం సేకరిస్తున్న భూములను సర్వే చేయడానికి రెవెన్యూ సిబ్బంది వెళ్లారు. భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు అడ్డుకున్నారు.పరిశ్రమల కోసం తాము భూములు ఇస్తే జీవనాధారం కోల్పో తామని ,కూలీలుగా మారి పనుల కోసం వలసెళ్లాల్సిన పరిస్థితి వస్తుందంటూ అధికారులకు విన్నవిం చుకున్నారు. భూములను సర్వే చేయనీబోమని భీష్మించుకుర్చున్నారు. దీంతో అధికారులు చేసేది లేక వెనుదిరిగి పోయారు. పోరాట కమిటీ నాయకులు పోటేళ్ల మురళి, యన్ వేంకటేశ్వర్లు, ఇరువ్వూరి బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు , ఉపేంద్ర హనుమంతరావు,రామకష్ణ తమ్మిసెట్టి శ్రీను ఉన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు : వివక్షత, అంటరానితనం, స్త్రీ అణచివేతకు వ్యతిరేకంగా కషి చేసిన మహాను భావుడు జ్యోతిరావు పూలే అని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మినీ బైపాస్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. నగర సిపిఎం కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా, పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కులు కల్పించాలని, సతీసహగమనం బాల్యవివాహాలు లాంటి మూఢ సాంప్రదా యాలకు వ్యతిరేకంగా మార్పులు తీసుకు రావడంలో ముందుండి పని చేసిన గొప్ప మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు ఎన్. వి.సుబ్బమ్మ,కె. పద్మ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్,నాయకులు ఆవుల పెంచలయ్య,మల్లికార్జున పాల్గొన్నారు

డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో : రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్ ఉమ్మారెడ్డి గుంట ప్రాంతంలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్ కమిటీల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య మాట్లాడు తూ పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశారన్నారు. మహిళలు చదువుకోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఎన్ రమణయ్య , డబ్బు గుంట శ్రీనివాసులు, మణి, రత్నం, సాయి, రమణయ్య, బాబు పాల్గొన్నారు. **ఎన్‌జిఒ కమిటీ ఆధ్వర్యంలో...** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఏ పి యన్ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా కమిటి ఘనంగా నిర్వహిం చింది. సోమవారం నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో ఎన్‌జిఒ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, నాయుడు. వెంకటస్వామిల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్‌జిఒ సంఘం నేతలుమన్నేపల్లి పెంచలరావు మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని అడుగుజాడల్లో పయనించి సమాజాభివద్ధికి కషి చేయాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని విజయ మహల్ గేట్ సమీపంలో గల పూలే దంపతుల విగ్రహాలకు జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ పాల్గొన్నారు.

పొదలకూరు : బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఊకోటి లక్ష్మీనారాయణ కొనియాడారు. పట్టణంలోని నెల్లూరు రోడ్ సమీపంలోనున్న బీసీ భవన్ వద్ద సోమవారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడారు. పొదల కూరు మండల బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల శ్రీనివాసులు, పముజుల శంకరయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు

కందుకూరులో...

కందుకూరు :సామాజిక న్యాయ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం నివాళు లర్పించారు. న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. ధమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు గాండ్లహరిప్రసాద్ భోధి, ఎ.ఎ.డి ఉపాధ్యక్షుడు చనమాలకోటేశ్వరరావు పాల్గొన్నారు. మహాత్మా జ్యోతి రావ్ పూలే 132 వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా స్థానిక కోవూరు రోడ్డు లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో : పట్టణ టిడిపి ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి సోమవారం నివాళులర్పించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, మండల రూరల్ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు పాల్గొన్నారు.

దోచుకోవడం..దాచుకోవడం ..

వైసిపిపై 'సోమిరెడ్డి' విమర్శలు

ప్రజాశక్తి-నెల్లూరు :దోచుకోవడం దాచుకోవడం తప్ప రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి ఒరగబెట్టిందేమీ లేదని , మంత్రిగా ఆయన జిల్లాలో కాలు పెట్టిన నాటి నుంచి ఆక్వా నుంచి యర్రగడ్డల రైతుల వరకు అందరికీ కష్టాలే అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ నేతలతో జరిగిన ఇదేం ఖర్మ సమావేశంలో ఆయన పాల్గొని అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్. పనబాక కష్ణయ్య, తాళ్లపాక అనూరాధ, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, బొమ్మి సురేంద్ర, జెన్ని రమణయ్య, పి.చెంచలబాబు యాదవ్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

పొదలకూరు :చదువుతో పాటు సమాజ సేవ కూడా ముఖ్యమైన అంశమని శ్రీ గాయత్రి విద్యామందిర్ కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలోని విద్యార్థుల చేత ఎమ్మార్వో కాలనీ లోని వద్ధాశ్రమంలో వద్ధులకు నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పులు, పళ్ళ, బ్రెడ్, బిస్కట్ ప్యాకట్లు, పంపిణీ చేయించారు. ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే అభివృద్ధి

పొదలకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి హయాంలోనే అభివద్ధి జరిగిందని, ఈ ప్రభుత్వం లో ఎలాంటి అభివద్ధి జరగలేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తాటిపర్తి పంచాయతీ పరిధిలోని ఆనాటి కండ్రిగ గ్రామంలో బాదుడే - బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. పొదలకూరు మండలాధ్యకులు తలచీరు మస్తాన్ బాబు, తాటిపర్తి టిడిపి నాయకులు కండె మస్తానయ్య, బాలిరెడ్డి.హనుమారెడ్డి,బుజ్జం సుబ్బి రామిరెడ్డి, కసిరెడ్డి సుబ్బారెడ్డి, పల్లారపు. వేణు, కష్ణ, చేవూరు వెంకటరమణయ్య, విజయ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలకు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజల నుండి అందే స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాధ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంయుక్త కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో డి ఆర్ ఓ సి వెంకటనారాయణమ్మతో కలిసి అర్జీలు స్వీకరించారు.

ప్రజల ఆదరణ మరవలేను..

జనసేన నేత 'కేతంరెడ్డి'

మాట్లాడుతున్న కేతంరెడ్డి వినోద్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :పవనన్న ప్రజా బాటలో ఇంటింటికి వెళితే ప్రజలు చూపిన ఆదరణ మరువలేనని జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని రాధే గెస్ట్ ఇన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో మే 17వ తేదీన ప్రారంభమైన పవనన్న ప్రజాబాట కార్యక్ర మం నిర్విరామంగా, నిరాటకంగా కొనసాగు తోందని, డిసెంబర్ 2వ నాటికి 200వ రోజుకి చేరుతుందన్నారు. పవన్ కళ్యాణ్‌ను ముఖ్య మంత్రిగా చూడాలనే కోరికతోనే తాను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా నెల్లూరు నగరంలో పార్టీ సంసిద్ధతతో ఉండేలా, పవన్ కళ్యాణ్ భావజాలాలను, పార్టీ భవిష్యత్తు లక్ష్యాలను ప్రతి ఇంటికీ తీసుకెళుతున్నామ న్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే ఉన్నత ఆశయంతో మొదలైన పవనన్న ప్రజాబాట కార్యక్రమం ఇప్పటి వరకు 28 డివిజన్లలో 12 డివిజన్లలో ఏ ఒక్క ఇంటినీ విస్మరిం చకుండా పూర్తి చేశామన్నారు. తమ పట్ల అపూర్వ ఆదరణ చూపిస్తున్న నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామన్నారు. ఇప్పటి వరకు కార్యక్రమం జరిగిన డివిజన్లలో ఈ కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగిందంటే ఆయా డివిజన్ నాయకుల సహకారం, కషి, తోడ్పాటు అన్నారు. ఎవరెన్ని కుటిల పన్నాగాలు పన్నుతున్నా పవన్ కళ్యాణ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆగకుండా ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. గడపగడపకు ప్రభుత్వ మని కార్యక్రమం చేపట్టామని సాక్షాత్తు సిఎం జగన్ రెడ్డి ఆదేశించినా నెల్లూరు సిటీలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌కి పట్టలేదని, కొన్ని రోజులు వాలంటీర్లను, సచివాలయ ఉద్యోగుల ను, పోలీసులను వెంటేసుకుని తిరిగి, ఇప్పుడు వారు తన వెంట తిరగకపోవడంతో రోజు కూలి మాట్లాడుకుని జనాన్ని తిప్పుకుంటు న్నారన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో కాబోయే ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అని, పవనన్న ప్రభుత్వంలో నెల్లూరు నగరాన్ని సమగ్ర అభివద్ధి చేస్తామన్నారు. ఆ దిశగా తమకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కేతంరెడ్డి వినోద్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో పి.చంద్రశేఖర్ రెడ్డి, కాకు మురళి రెడ్డి, కార్తిక్, హేమంత్ రాయల్, రాము, జీవన్, కుక్క ప్రభాకర్, శ్రీకాంత్, వర ప్రసాద్, జాఫర్, వినయ్, సుజన్ సింగ్, చరణ్, సియోను, చిన్నా, దయాకర్, వెంకటేశ్వర్లు, దివాకర్, పవన్. వీర మహిళలు సునంద, కుసుమ, ఝాన్సీ, మేరీ, ప్రీతి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ 'మానుగుంట '

ప్రజాశక్తి -కందుకూరు :సంక్షేమ పథకాలు అందిండచమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఓగూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి ఎంపి ఆదాల ప్రభాకర్రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను అర్హులకు వివరించారు. ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. వైఎస్సార్, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ తొట్టెంపూడి అనసూర్య, ఎంపీపీ ఇంటూరి సుశీల, సర్పంచ్ యనమద్రి కొండయ్య, మాజీ సర్పంచ్ వై. సుబ్బారావు, ఎంపిడిఒ పి.విజయశేఖర్, తహ సీల్దార్ డి.సీతారామయ్య, పీహెచ్సీ వైద్యాధికారిణి కేపీ, స్వాతి, నాయకులు చీమల వెంకట రాజా, శ్రీనివాసులు, దగ్గుమాటి కోటయ్య, మాచర్ల, కార్యదర్శి హైందవి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -కందుకూరు :డిసెంబర్ 9వ తేదీన హైదరాబాదులోని ఐఆర్డీఎఐ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎల్ఐసి ఎఓఐ నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య పిలుపునిచ్చారు. సోమవారం కందుకూరు జీవిత బీమా కార్యాలయం వద్ద ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ పాలసీదారుల పై విధిస్తున్న జిఎస్టి భారాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు, ఎల్ఐసి ఏజెంట్లు వరప్రసాద్, మధు, మాల్యాద్రి, కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పత్తి పాటి వెంకటేశ్వర్లు, శ్రీధర్, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే విమర్శలు..

ప్రజాశక్తి -కందుకూరు :ప్రభుత్వ లబ్ధిని పొంది సంక్షేమ పథకాల ఫలాలను అనుభవిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాల లద్దిని వివరించడం కోసం వెళ్లిన అధికారులపై అనవసర ప్రేలాపనలు చేసిన పల్లె రఘు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఓగూరు వైఎస్సార్ సీపీ నాయకులు చీమల వెంకట రాజా, దగుమాటి కోటయ్య, తోట్టెపూడి శ్రీనివాసులు, మాచర్ల తెలిపారు. ఈ మేరకు వారు ఓ ప్రకటనలో తెలిపారు. కులం, మతం, వర్గం తేడాలు లేకుండా ముఖ్య మంత్రి వైఎస్, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నారన్నారు.

సమస్యల్లో మధ్యాహ్న భోజన కార్మికులు

నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం భోజన పథకంలో సరికొత్త పేర్లు పెట్టి మార్పులు చేసి పిల్లలకు వడ్డిస్తున్న భోజనం తినలేక పోతున్నారని, ప్రభుత్వం స్పందించి పిల్లలు ఇష్టపడి తినే పాత మెనూనే యధాతథంగా కొనసాగించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులను కలిసిన యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.మధ్యాహ్నభోజన పథకం యూనియన్ నాయకులు ఎస్‌కె రెహనాబేగం, ఎస్.సరళమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :నగర వ్యాప్తంగా ఉన్న ప్రకటన హోర్డింగ్స్ లపై ప్రత్యేక దష్టి సారించి యాడ్ ఏజెన్సీల నుంచి నిర్దేశించిన పన్నులను వసూలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ముందుగా డయల్ యువర్ కమిషనర్ ద్వారా 17 ఫిర్యాదులను అందుకున్నారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లో వాణిజ్య ప్రకటనలను గుర్తించి రెవెన్యూ వసూళ్లను పెంచాలని సూచించారు. స్పందన వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, ఎమ్.హెచ్.ఓ డాక్టర్ వెంకట రమణ, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

లైంగిక వేధింపులను అరికట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు :మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులను పూర్తిస్థాయిలో అరికట్టాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మహిళలు, బాలల సంరక్షణకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న భేటీ బచావో- భేటీ పడావో, మహిళల, బాలల సంరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య అధికారులకు వివరించారు. జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ ధనలక్ష్మి, మెప్మా పీడీ రవీంద్ర, సమగ్ర శిక్ష పిఓ ఉషారాణి, ఇన్చార్జి డి ఈ ఓ సుబ్బారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య ఉన్నారు.

సమయపాలన పాటించని సిబ్బంది


ఖాళీగా ఉన్న ఉద్యోగి స్థానం

ప్రజాశక్తి-మర్రిపాడు : గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండల కార్యాలయాలకు వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసింది. సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని ప్రజలు వాపోతున్నారు. సోమవారం మండలంలోని భీమవరం, చినమాచనూరు గ్రామ సచివాలయాల్లో ఉదయం 11గంటలకు సిబ్బంది రావడం లేదని ప్రజలు ఆరోపించారు. దాంతో వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు అధికారుల కోసం పడి గాపులుకాశారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, బాధ్యతగా పనిచేయాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. సోమవారం ఆయన మహిమలూరు సచివాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని వాలంటీర్లకు ఎప్పటికప్పుడు ఎస్.డి.జి., ఆయుష్మాన్ భారత్, ఇతర సర్వీసులపై తగిన విధివిధానాలు తెలియజేసి, సకాలంలో పూర్తి చేయాలని కోరారు. బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా ప్రతిరోజు వేయాలని డిసెంబర్ నుంచి బయోమెట్రిక్ విధానంలో జీతాల చెల్లింపులు ఉంటాయని కావున అందరూ అప్రమత్తంగా తమ హాజరును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్ పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష సమావేశం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని రేవూరు గ్రామ సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వంపై డివిజన్ లెవెల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రమణయ్య అధికారులతో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అభివృద్ధి పథకాలు, పనులు గూర్చి చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మధుసూదన్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ ప్రదీప్, ఆర్‌డబ్ల్యుఎస్ సుదర్శన్, సర్పంచ్ బుజ్జమ్మ, ఉప సర్పంచ్ నాగార్జున రెడ్డి, వాలంటీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విడవలూరులో సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు భావనమ్మ ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రామతీర్థం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు నర్సులు సరిగా ఉండడం లేదని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ఎవరికైనా ఆరోగ్యం సరిగా లేకపోతే నెల్లూరుకు వెళ్లవలసి వస్తుందని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్లు ఉండి తరుణంలో గ్రామస్తులు భయభ్రాంతులకు గురికాకుండా చూడాలని కోరారు. అయితే అన్ని శాఖల అధికారులతో 2022-23 అంచనా బడ్జెట్ ఆమోదిస్తున్నట్లు భావన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతకు సత్కారం

జిలానిబాషాను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడిగా ఎంపికై కలెక్టర్ కెవిఎన్.చక్రధర్ బాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎఎస్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు షేక్.జిలాని భాషాను సోమవారం పాఠశాల సిబ్బంది స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు పూలమాలలతో సత్కరించి ఆయన విద్యార్థులకు అందిస్తున్న బోధన సేవలు తదితర వాటిని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మహమ్మద్, అబ్దుల్ హమీద్, కరటంపాడు ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసులు, రహమతాబాద్ మత పెద్ద పఠాన్ ఫయాజ్ అహ్మద్ ఖాన్ ఖాదిరి, అదనపు ప్రధానో ఉపాధ్యాయులు ఎస్.సుధాకర్ రావు, ఇతర ఉపాధ్యాయులు హరికృష్ణ, దొరబాబు, ఆజాజ్, అబ్దుల్ షరీఫ్, స్థానికులు అబ్దుల్ రెహమాన్, షేక్.సుబహాన్ అలియాస్ మొహిదీనా, సయ్యద్ జమీల్, సయ్యద్ అబీద్, పఠాన్ జావిద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్ కింద పడి చిన్నారి మృతి

ప్రజాశక్తి-కొండాపురం : థమ్సప్ వ్యాన్ కిందపడి చిన్నారి మృతి చెందిన ఘటన మండలంలోని సాయిపేట ఎస్‌టి కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. కొండాపురానికి చెందిన వ్యాను ఎస్‌టి కాలనీకి వచ్చి దుకాణాలకు థమ్సప్ సరఫరా చేసి వ్యాన్ రివర్స్ తీసుకుంటుండగా ముందు వైపున పడి అక్కడికక్కడే మృతి చెందింది. కొండాపురం ఎస్ఐ ఎస్.కె.సుభాని తెలిపిన వివరాల మేరకు.. మృతి చెందిన చిన్నారి తలపల రేణు ప్రియ (2) నానమ్మ శీనయ్యకు ఈ ఆయన్ను మానవ సంతానమని ఆడుకుంటూ ఉండగా, గమనించని వ్యాన్ డ్రైవర్ రివర్స్ తీసుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. చిన్నారి మృతితో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జగన్‌రెడ్డి పాలనపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రజలకు జగన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అన్యాయాలపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" మరియు "బాదుడే బాదుడు" కార్యక్రమాలపై మంగళవారం ట్రంక్ రోడ్డులోని మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల టిడిపి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. సోమవారం కావలిలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, జోన్ 4 ఇన్‌చార్జులు బిసి జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లినేని రామారావు, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. కావున ఈ సమావేశానికి కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాలలోని పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పట్టణంలోని ముఖ్య నాయకులు తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ప్రత్యేక అలంకరణలో గ్రామోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి : అయ్యప్ప స్వాముల విగ్రహాలను ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవాన్ని వైభవంగా అన్నపూర్ణ నగర్‌కు ఊరేగింపుగా చేరుకున్నారు. అనంతరం స్వాముల పడిపూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఏర్పాటుచేసిన భజన భక్తి గీతాలు అందరిని ఆకర్షించాయి. మధ్యాహ్నం స్వాములకు ఏర్పాటు చేసిన భోజనాన్ని ఎంఎల్‌ఎ ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి, ముత్తుల శ్రీనివాసులు, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియారం ఎస్తాని, శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ప్రజాశక్తి-కొడవలూరు : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని 19వ వార్డు వవ్వేరు గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన రెండు కుటుంబాలకు వైఎస్‌ఆర్ బీమా పథకం సాయం కింద పది పదివేల రూపాయలు నగదును సోమవారం వైసిపి నాయకులు కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అందజేశారు. వవ్వేరు గ్రామానికి చెందిన రాగి బుజ్జయ్య సోమవారం గుండెపోటుతో మరణించడంతో బుజ్జయ్య కుటుంబానికి పదివేల రూపాయలు, ఇటీవల కరెంటు షాక్ తో మతి చెందిన కనకల మాలకొండయ్య కుటుంబానికి పదివేల రూపాయలు నగదు వైఎస్‌ఆర్ బీమా పథకం సహాయం కింద అందజేశారు. బుజ్జయ్య, మాలకొండయ్య కుటుంబ సభ్యులకు కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయన వెంట వవ్వేరు సచివాలయం సెక్రటరీ శ్రీలత, మహిళా పోలీస్ అమని, వెల్ఫేర్ అసిస్టెంట్ వాసు, వలంటీర్లు ఉన్నారు.

క్రీడామైదానాల ప్రయివేటీకరణను ఆపాలి

కావలి ఆర్‌డిఒకు వినతినిస్తున్న డివైఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడా మైదానాలను ప్రయివేటీకరణ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సోమ వారం డివైఎఫ్‌ఐ నాయకులు ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం డివైఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి పి.పెంచల నరసింహం మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ ఆనాటి పాదయాత్రలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఒకపక్క ప్రయివేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. ఈ రోజు పిల్లలు, క్రీడాకారులు ఆడుకునే క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియాలను కూడా ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వాలను కోవడం చాలా దారుణమైన విషయమన్నారు. జిల్లాలో ఉన్న ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఇప్పటికే స్విమ్మింగ్ పూల్ నెలకి రూ.1,30,000 చొప్పున ప్రయివేటు వ్యక్తులకు మూడు సంవత్సరాలు పాటు ప్రభుత్వం లీజుకి ఇస్తుందన్నారు. స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న సభ్యులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు సంవత్సరానికి రు.8,000 చొప్పున ఉంటే అది ప్రయివేటు వ్యక్తుల చేతికి చేరితే రెట్టింపు ఫీజు రూ.16,000 అయ్యే పరిస్థితి ఉందని, అంతేకాకుండా స్టేడియంలో ఉన్న ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ పది కోర్టులను నిర్మించడానికి కోటి 60 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, ఇప్పుడు దానిని కారు చౌకగా ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడానికి సిద్ధపడటం చాలా అన్యాయమ న్నారు. దీని వల్ల పేద క్రీడాకారులు ప్రాక్టీసు చేయాలంటే చాలా ఖర్చు అవుతుం దన్నారు. వారు క్రీడారంగంలో వెనుకబడ తారన్నారు. కనుక ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మైదానాలను, ఇండోర్ స్టేడియాలను ప్రవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వకుండా వాటిని ప్రభుత్వ అధీనంలోనే ఉంచి, కొత్తగా క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి, క్రీడాకారులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నాయకులు యర్రంశెట్టి ఉదయ్, జాన్సన్, మాధవ్, క్రాంతికుమార్, యర్రంశెట్టి ఆదిత్య రామ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాలు ప్రయిటీకరణ చేయొద్దు

ప్రజాశక్తి-కోవూరు : క్రీడా మైదానాల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద డివైఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. డివైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నెల్లూరులో ఉన్నటువంటి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియన్ని ప్రయివేటుకు వ్యక్తులకు లీజుకు ఇవ్వడాన్ని డివైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర తీవ్రంగా వ్యతిరేకించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను పోటీపడి మరి ప్రయివేటు పరం చేయడం సిగ్గుమాలిన చర్య అని తెలియజేశారు. అదేవిధంగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మైదానాపైన కన్ను పడిందన్నారు. పేద మధ్యతరగతి క్రీడాకారులు విద్యార్థులు, సిటిజన్స్, సీనియర్ సిటిజన్స్ వ్యాయామానికి ఉపయోగపడే విధంగా ఉన్నాయని, ఇప్పుడు ప్రయివేటుపరం చేస్తే పే అండ్ ప్లే విధానం తీసుకొస్తారని తెలియజేశారు. ప్రయివేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు యువతీ యువకులు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. డివైఎఫ్‌ఐ నాయకులు రాము. సతీష్, ప్రసాద్, విజయ్, శ్రీకాంత్, చాంద్ బాషా, కరీముల్లా, నాయబ్ నాయబ్ బాషా, జిలాని తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరులో వినతినిస్తున్న డివైఎఫ్‌ఐ నాయకులు

వ్యవసాయ భూముల్లో లేఅవుట్లు

- కన్వర్షన్ కాకుండానే వినియోగించడం నేరం : తహశీల్దారు

ప్రజాశక్తి-వింజమూరు

పట్టణంలో వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూమిగా చూపించడం, ఆ భూములను లేఅవుట్లుగా చూపించి కన్వర్షన్ కాకుండానే వినియోగించుకోవడం నేరమని తహశీల్దార్ చొప్ప రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యవసాయ భూములను కొని ప్రభుత్వానికి చెల్లించాల్సిన కన్వర్షన్ ఫీజు చెల్లించకుండా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అటువంటి వాటిని నోటీసులు ఇచ్చి కన్వర్షన్ ఫీజు 5శాతం అపరాధ రుసుం 5 శాతం మొత్తంగా 10 శాతం ఫీజును చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేశామన్నారు. సకాలంలో చెల్లించకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల బదిలీ నిషేధ చట్టం 1977 సెక్షన్ 4 కింద కూడా భూ యజమానులకు నోటీసులు ఇచ్చి చట్టపకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో ఇప్పటిదాకా 55 లేఅవుట్లు కన్వర్షన్ కాకుండా ఉన్నాయని కొన్నింటికి నోటీసులు జారీ చేశామని, మరికొన్నింటికీ త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. జారీ చేసిన 15 రోజుల లోపల వారి సమాధానం తెలపాలని మండల ప్రజలకు తెలియజేశారు.

10 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి : ఆవాజ్

ప్రజాశక్తి-కోవూరు : ముస్లిములకు రిజర్వేషన్లు పదిశాతం కేటాయించాలని ఆవాజ్ జిల్లా కమిటీ నాయకులు చాంద్‌బాషా డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీతాపోలయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ2002 సంవత్సరంలో ఆవాజ్ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు 20 సంవత్సరాలు పూర్తయిన, అప్పటినుంచి ఆవాజ్ ప్రతి ఒక్క జిల్లాలో ముస్లిములకు సంబంధించి ప్రతి ఒక సమస్యను తీసుకొని పనిచేస్తుందన్నారు. ముస్లిం రిజర్వేషన్లకు సంబంధించి, పది శాతం కేటాయించాలని చెప్పి ఢిల్లీ వరకు ఈ సమస్యను తీసుకుని పోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో గురుకుల పాఠశాల లు షాదీ మంజిల్ లేని దగ్గర షాది మంజిల్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఘోష హాస్పిటల్ ఏర్పాటు చేయాలని మండలాల అధికారులకు, కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశామన్నారు. ఈనెల 29వ తేదీ ఆవాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయ మహల్ గేట్ మినీ బైపాస్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. లౌకికవాదులు, ప్రజాతంత్ర వాదులు రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కోరారు. మండల సీనియర్ నాయకులు ఖాదర్‌బాషా, కరీముల్లా, మాబాషా, అఫ్రోజ్, వెంకటేష్, తదితరులున్నారు.

పేదల భూములు కాపాడాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తున్న బిజ్జంపల్లి గ్రామస్తులు

పెత్తందారుల నుండి పేదలైన ముస్లిముల భూములను కాపాడాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం పుచ్చులపల్లి సుందరయ్య భవనం నుండి బిజ్జంపల్లి గ్రామ ముస్లిములతో ర్యాలీగా బయల్దేరి తహశీల్దార్ కార్యాలయం చేరుకొన్నారు. భూస్వాములు, పెత్తందారుల దౌర్జన్యాలపై నిరసన తెలిపారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సంధానిబాషాకు లబ్ధిదారులతో సమస్యల వినతి పత్రాన్ని జిల్లా రైతు సంఘం నాయకులతో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ భూస్వాముల చేతుల్లో ఎన్నో ఎకరాలు ఉన్నాయని పేదలకు ఇచ్చిన భూముల్లో వేరే గ్రామంలో శ్మశానం ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. శ్మశాన వాటిక ఎవరికైనా అవసరమేనని రెవెన్యూ అధికారులు స్పందించి అదే గ్రామంలో ఏర్పాటు చేస్తే సమస్యలు తలెత్తకుండా గ్రామాల మధ్య ఘర్షణలు జరగకుండా ఉంటాయన్నారు. ఓటమి జీర్ణించుకోలేని కొంతమంది రాజకీయ నాయకులతో పేదలైన ముస్లిముల భూములను చదును చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. కచ్చితంగా శ్మశానం అవసరమైతే పెత్తందార్ల చేతుల్లో ఉన్న భూములను ఇచ్చి లేక అదే గ్రామంలో ప్రభుత్వ భూములను గుర్తించి శ్మశాన వాటిక లేని లింగంనేనిపల్లి గ్రామస్తులకు ఇవ్వాలని వేరే గ్రామం బిజ్జంపల్లి పేదల భూములో చదును చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. శ్మశాన వాటిక అవసరంపై ముందుగా గ్రామాలలో చర్చించి 2013 సవరణ ప్రకారం లబ్ధిదారులకు న్యాయం చేయాలని లేదా అదే గ్రామంలో ప్రభుత్వ భూమిని గుర్తించి లేని పక్షంలో ఇరు గ్రామాల వారితో చర్చించి శ్మశానం ఏర్పాటు చేయాలి కానీ శక్తి లేని ముస్లిం పేదలపై దౌర్జన్యం చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ భూములో చదును చేయడం రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే పరిష్కరించక పోతే రైతు సంఘంగా రాష్ట్రమంతా విస్తరించి ఉందని తీవ్ర ఆందోళనలు చేయాల్సి వస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, బిజ్జంపల్లి లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : భారత దేశానికి మార్గదర్శనం చేసి ఎందరిలో స్ఫూర్తి నింపే సంస్కరణలు చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే యువతరానికి ఎంతో ఆదర్శనీయుడని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో ఆత్మకూరులోని ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడిగా పూలే అనేక రచనలు చేశారన్నారు. కుటుంబ వ్యవస్థలో కొనసాగుతున్న వివక్షను ప్రశ్నించి మహోన్నత వ్యక్తి అని, తనతో సమానంగా తన భార్యను చదివించి ఉపాధ్యాయురాలిని చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అని పేర్కొన్నారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, సిండికేట్ ఫార్మర్స్ సొసైటి చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగుమాటి శివారెడ్డి, మహబూబ్ బాషా, నోటి వినయ్ కుమార్ రెడ్డి, నలిశెట్టి శ్రీనివాసులు, సయ్యద్ జమీర్ బాషా, కొప్పోలు చిన్నపరెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్ యాదవ్, నందవరం ప్రతాప్, అబ్దుల్లా, బడే నరేంద్రరెడ్డి, జమ్రు, అట్రాసిటీ కమిటీ సభ్యులు మట్లి సురేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతీరావుపూలేను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైసిపి క్యాంప్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతిలో ఘనంగా ఆయన అన్న నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దేశంలోని సంఘ సంస్కర్తలలో ఒకరని పేద అణగారిన వర్గాలకు మహిళలకు సమాన హక్కుల కోసం పోరాడే వ్యక్తిగా పేరుగాంచారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం జ్యోతిరావుపూలే

ప్రజాశక్తి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా సోమవారం కావలి నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యం లో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బా నాయుడు మాట్లాడుతూ భారతమాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత అయిన మహాత్మా జ్యోతిరావు పూలేకి ఆశయాలను తెలుగుదేశంపార్టీ కొనసాగిస్తుందన్నారు. తదుపరి కావలి పట్టణ బిసిసెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖట్గున్ గ్రామంలో జన్మించారన్నారు. నాటి పీష్వా రాజుల దగ్గర జ్యోతిరావు కుటుంబం పూలమాలలు కట్టి అమ్మే వృత్తిని కొనసాగించిన కారణంగా పూలే అనే పేరు ఆయనకు వచ్చిందన్నారు. గాంధీజీ కన్నా ముందే 'మహాత్మా' అనే బిరుదు పొందిన వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయాలను కొనసాగించారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, బొట్లగుంట శ్రీహరి నాయుడు, గుత్తికొండ కిషోర్ బాబు, ఎస్.కె.మస్తాన్, జ్యోతి బాబురావు, డాక్టర్ ఎగురి చంద్రశేఖర్, అక్కిలిగుంట సూర్య ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - కావలి : సామాజిక రుగ్మతలపై పోరాడి అలుపెరగని సంఘ సేవకుడు మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం పలువురికి ఆదర్శప్రాయమని డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కావలి పట్టణంలోని 8వ వార్డు మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఆ మహాత్మాజ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. దొడ్ల మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో జన్మించి ఆనాటి సాంఘిక దురాచారాలపై పోరాడి అందరికీ చదువు అందించి మహిళాభ్యుదయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని వారి సేవలను కొనియాడారు. డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి పూలేను చదువులు చెప్పించి వారు కలిసి ఆనాటి పరిస్థితులపై సాంఘిక దురాచారాలపై పోరాడి జీవితాంతం ఆదర్శమూర్తులుగా సమాజం కోసం పాటుపడిన మహనీయులుగా జీవించారని తెలిపారు. తదనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ సలహాదారు ఎం.మాలకొండారెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజంలో ఎదగాలని కోరారు.

జ్యోతిరావుపూలేకు వేమిరెడ్డి నివాళులు

ప్రజాశక్తి-నెల్లూరు : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సంద్భంగా సోమవారం రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సామాజిక విప్లవోద్యమ పితామహులు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలేను నెల్లూరులోని తన కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు, సాధికారత కోసం చేసిన కృషిని కొనియాడారు.

కావలి సీనియర్ సివిల్‌జడ్జివారి కోర్టులో
ఓ.యస్. 4/22
ఎదురూరి రాజమ్మ - వాది
వర్సెస్
పాలవెల్లి పద్మావతి,
మరియు ఇతరులు - ప్రతివాదులు
టు,
డి4). **పాలవెల్లి రమణమ్మ, భర్త వెంకటసుబ్బారెడ్డి,**
బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామం,
జలదంకి మండలం, నెల్లూరు జిల్లా. అనువారికి.
ఈ నెంబరు దావాలో వాది తనబాకీ రాబట్టుకొనుటకు ప్రోనోటు దావా దాఖలు చేసుకొని వున్నందున నోటీసు నిమిత్తం **వాయిదా తే.13-12-2022ది.** నకు వేయబడివున్నది. కావున ఆదినమున పైకోర్టు నందు హాజరై, మీకుగల అభ్యంతరములు తెలుపు కొనవలెను. లేని పక్షంలో మీపరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది.13-12-2022
ఇట్లు,
పువ్వాడ ప్రసాద్, బి.యల్.
వాదితరుపు అడ్వకేటు.కావలి.
సెల్: **9440334204**

కావలి సీనియర్ సివిల్‌జడ్జివారి కోర్టులో
ఓ.యస్.5/22
ఎదురూరి రాజమ్మ - వాది
వర్సెస్
పాలవెల్లి పద్మావతి,
మరియు ఇతరులు - ప్రతివాదులు
టు,
డి4). **పాలవెల్లి రమణమ్మ, భర్త వెంకటసుబ్బారెడ్డి,**
బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామం,
జలదంకి మండలం, నెల్లూరు జిల్లా.
అనువారికి.
ఈనెంబరు దావాలో వాది తనబాకీ రాబట్టుకొనుటకు ప్రోనోటు దావా దాఖలు చేసుకొని వున్నందున నోటీసు నిమిత్తం వాయిదా తే.13-12-2022ది నకు వేయబడివున్నది. కావున ఆదినమున పైకోర్టునందు హాజరై,మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెను.లేని పక్షంలో మీపరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది.13-12-2022
ఇట్లు
పువ్వాడ ప్రసాద్, బి.యల్.
వాదితరుపు అడ్వకేటు.కావలి.
సెల్: **9440334204**

ఘటనా స్థలంలో డిఎస్‌పి పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం



: స్థానిక ఆదర్శ పాఠశాల సమీపాన ఉన్న ఓ నివాసంలో శనివారం అర్ధరాత్రి హత్య జరిగిన ప్రదేశాన్ని కేసు దర్యాప్తులో భాగంగా సోమవారం కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ పోలీస్ సిబ్బందితో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ.. కడప జిల్లా కాశీనాయన మండలం కొండ్రాజుపల్లి గ్రామానికి చెందిన అంబూరు సుబ్బారావు (28) అనే వ్యక్తి పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల గ్రామంలోని బెస్తకాలనీకి చెందిన పఠాన్ మెహరున్నిసాతో గతకొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం ఏర్పడిందన్నారు. ఇటీవల తరచూ ఇరువురికి మనస్పర్థలు వచ్చి గొడవలు పడుతున్న నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి సీతారామపురంలోని ఆదర్శ పాఠశాల సమీపంలో ఉన్న వారి సొంత నివాసంలో మృతుడిని హత్య చేసి, ఘటనా స్థలానికి సమీపాన ఉన్న ముళ్ల పొదల్లో వారి వెంట తెచ్చుకున్న ద్విచక్ర వాహనంపై మృతదేహాన్ని ఉంచి పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. కేసు దర్యాప్తులో ఉందని పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఆయనవెంట ఉదయగిరి సిఐ గిరిబాబు, సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు ఎస్ఐలు కె.కిషోర్‌బాబు, జి.అంకమ్మ, బి.బాలు, మహేంద్ర నాయక్ ఉన్నారు.

కోవూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.267 / 2022
ముసలి రాధాక్రిష్ణ ... వాది
Vs
మునగశెట్టి వేణు ... ప్రతివాది
To,
మునగశెట్టి వేణు, S/o **పెంచలయ్య,**
కొమరిక గ్రామం, ఇందుకూరుపేట మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అను వారికి
వాది పై దావా పరిహారం కోరి నీమీద దావా దాఖలు చేసియున్నందున నీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే14-12-2022ది**న వేసియున్నారు. ఆదినం ఉదయం 10.30 గంటలకు నీవు పై కోర్టులో హాజరై నీకుగల ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల నీ పరోక్షమందు దావా తీర్మానించబడును.
ఎ. సుబ్రమణ్యం
వాది తరపు అడ్వకేటు

కావలి సీనియర్ సివిల్‌జడ్జివారికోర్టులో
ఐ.ఏ. 39/22
ఓ.యస్. 5/22
ఎదురూరి రాజమ్మ - పిటిషనర్ / వాది
వర్సెస్
పాలవెల్లి పద్మావతి,
మరియు ఇతరులు - రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
టు,
ఆర్4). **పాలవెల్లి రమణమ్మ, భర్త వెంకటసుబ్బారెడ్డి,**
బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామం,
జలదంకి మండలం, నెల్లూరు జిల్లా.
అనువారికి.
పైనెంబరు దావాలో పిటిషనర్ / వాది తన ప్రోనోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలుచేసి, ప్రతివాదుల ఆస్తిని జప్తు కోరి, పిటిషన్ దాఖలు చేసుకొని వున్నందున నోటీసు నిమిత్తం వాయిదా **తే.13-12-2022ది** నకు వేయబడివున్నది. కావున ఆదినమున పైకోర్టునందు హాజరై, మీకుగల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని పక్షంలో మీపరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది.13-12-2022
ఇట్లు,
పువ్వాడ ప్రసాద్, బి.యల్.
వాదితరుపు అడ్వకేటు.కావలి.
సెల్: **9440334204**

కావలి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. 33/2022
ఓ.యస్.4/22
ఎదురూరి రాజమ్మ - పిటిషనర్ / వాది
వర్సెస్
పాలవెల్లి పద్మావతి
మరియు ఇతరులు - రెస్పాండెంట్లు / ప్రతివాదులు
టు,
ఆర్4).**పాలవెల్లి రమణమ్మ, భర్త వెంకటసుబ్బారెడ్డి,**
బ్రాహ్మణక్రాక అగ్రహారం గ్రామం,
జలదంకి మండలం, నెల్లూరు జిల్లా.
అనువారికి.
పైనెంబరు దావాలో పిటిషనర్ /వాది తనబాకీ రాబట్టుకొనుటకు ప్రోనోటు దావా దాఖలు చేసి, ప్రతివాదుల ఆస్తిని జప్తి కోరి, పిటిషన్ దాఖలు చేసుకొని ఉన్నందున నోటీసు నిమిత్తం వాయిదా **తే.13-12-2022ది** నకువేయబడివున్నది. కావున ఆదినమున పైకోర్టునందు హాజరై, మీకుగల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని పక్షంలో మీపరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది.13-12-2022
ఇట్లు,
పువ్వాడ ప్రసాద్, బి.యల్.
వాదితరుపు అడ్వకేటు.కావలి.
సెల్: **9440334204**